జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, ఫిబ్రవరి 5 , 2026 పేజీలు: 7



## ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే

# ప్రభుత్వ ధ్యేయం

### గద్వాల కలెక్టర్ బి.ఎం.సంతోష్




## కొల్లాపూర్ పట్టణానికి ఇందిరమ్మ

# ఇళ్ల మంజూరు

### రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి
గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల పక్షానే ఉన్న కర్నె శివ ను మళ్లీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నే శివ పైన మీ అందరి ఆశీస్సులు ఉండాలని వివరిస్తున్న మంత్రి జూపల్లి.కొల్లాపూర్ మున్సిపాలిటీ లోని 17 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నె శివకుమార్ గారికి మద్దతుగా మంత్రి జూపల్లి కృష్ణారావు 17వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత



## బ్యాలెట్ పేపర్ల ముద్రణలో

# అప్రమత్తత అవసరం

- జిల్లాలో 428 మంది అభ్యర్థులు
-కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ



## ట్యాంక్‌బండ్ దుస్థితి చూసి కంటతడి పెట్టిన

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్!

- "అభివృద్ధిని ఆపేసిన కాంగ్రెస్ చేతకానితనం నగరాన్ని వెనక్కి నెడుతోంది"
- మాజీ మంత్రి తీవ్ర విమర్శలు



మహబూబ్‌నగర్, (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ నగరానికి తలమానికంగా భావించిన ట్యాంక్‌బండ్ దుస్థితిని చూసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కంటతడి పెట్టారు. ఒకప్పుడు ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం, ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక ప్రణాళికలతో

## సమస్యాత్మక పోలింగ్

# కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

- మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



# ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం



గద్వాల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):సమాజంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మన సమాజంలో అంటరానితనం వంటి పలు సామాజిక రుగ్మతలు ఎక్కువగా ఉండేవని,ఎంతోమంది సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా అస్పృశ్యతను, ఇతర రుగ్మతలను రూపుమాపడం జరిగిందన్నారు.ఆనాటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుంచి ఏటా ఫిబ్రవరి 4న,సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. మనుషులంతా ఒక్కటే,కలిసిమెలిసి జీవించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు.మనం ఏ హోదాలో ఉన్నప్పటికీ మన దగ్గరకు వివిధ పనుల నిమిత్తం వచ్చే పౌరులకు మన పరిధిలో అవసరమైన సేవలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు.అనంతరం సామాజిక న్యాయ దినోత్సవం ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,రమేష్ బాబు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తత అవసరం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కోసం ఎంపిక చేసిన ప్రింటింగ్ ప్రెస్‌ను ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో 347 మంది, భూత్పూర్ మున్సిపాలిటీలోని 10 వార్డులలో 41 మంది, దేవరకద్ర మున్సిపాలిటీలోని 12 వార్డులలో 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని వెల్లడించారు. జిల్లాలోని ఒక మున్సిపల్ కార్పొరేషన్, రెండు మున్సిపాలిటీలలో కలిపి మొత్తం 428 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ముద్రణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 11న పోలింగ్, అవసరమైతే 12న రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.

ఈ తనిఖీలో మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ నోడల్ అధికారి నర్సింహులు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ పట్టణానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసి ఓటమి చెందిన ప్రజల పక్షాన నిలిచిన కర్నె శివ ను ఈ సారి కౌన్సిలర్ గా గెలిపించాలని మంత్రి జూపల్లి ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేసిన గ్యారంటీలో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలను ఒకదానికి ఒకటి ప్రభుత్వాలు ప్రజలకు అందించుకుంటూ వస్తుంది.అనంతరం గత ఎన్నికల్లో కొల్లాపూర్ మున్సిపాలిటీ ని అప్పగిస్తే కొల్లాపూర్ అభివృద్ధి గాలికి వదిలేసారని ప్రజల పక్షాన నిలిచే నాయకులను ఎన్నుకోవాలని మంత్రి వివరించారు. పట్టణ కేంద్రంలో ఇదివరకే ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ లబ్ధిదారుల కుడా అందజేశాము మళ్లీ ఇప్పుడు,పట్టణంలో ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందరికీ వచ్చే విధంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చేస్తామని వారు అన్నారు. ప్రజలు హంగులు ఆర్భాటలకు పోయి అప్పులు చేసుకోవద్దని తమ పిల్లలను మంచిగా చదివించుకోవాలని మంత్రి జూపల్లిఅన్నారు.కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ దరావత్ జానకి బుధవారం పరిశీలించారు. ముందుగా దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి సిబ్బందితో సమావేశమయ్యారు.

అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టంగా అమలు చేయాలని దేవరకద్ర సబ్ఇన్‌స్పెక్టర్ నాగన్నకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు పంపిణీ, మద్యం సరఫరా, ఉచిత వస్తువుల పంపకాలు లేదా నియమావళి ఉల్లంఘన జరిగితే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

మున్సిపల్ ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుతంగా, సజావుగా జరిగేలా పోలీసు శాఖ తరఫున పూర్తి స్థాయి భద్రతా ఏర్పాట్లు కల్పిస్తామని ఎస్పీ తెలిపారు.

# ట్యాంక్‌బండ్ దుస్థితి చూసి కంటతడి పెట్టిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్!



అభివృద్ధి చేయాలని భావించిన ప్రదేశం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవడం ఆయనను కలచివేసింది. బుధవారం ట్యాంక్‌బండ్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన భావోద్వేగానికి లోనై మాట్లాడుతూ, “మహబూబ్‌నగర్ ప్రజలకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ కంటే మెరుగైన వసతులు కల్పించాలని ప్రణాళికలు సిద్ధం చేశాం. వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, లైటింగ్, మత్స్యకారులకు చేపల పెంపకం వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పించాం. కానీ ఇవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యం, చేతకానితనం వల్ల అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని విమర్శించారు. “ఎన్నికల సమయంలో ఎలా ఉందో ఇప్పటికీ అలాగే ఉంది. మా మీద కోపం ఉంటే అభివృద్ధిని ఆపకూడదు. ప్రజల ప్రయోజనాలే ముఖ్యం” అని స్పష్టం చేశారు.

పేదలకు అత్యవసర వైద్యం అందించేందుకు బస్టాండ్ ముందు వెయ్యి పడకల ఆస్పత్రి నిర్మించామని, ఒక్కో సెకండ్ ప్రాణాలకు విలువైనదని భావించి ఆ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులు దానిపై కూడా విమర్శలు చేయడం బాధాకరమన్నారు.

అలాగే రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయడం లేదని, తాగునీటి సరఫరా కూడా క్షీణించిందని అన్నారు. “గతంలో 15 రోజులకు ఒకసారి నీరు వచ్చేది. మా హయాంలో రోజూ నీరు ఇచ్చాం. ఇప్పుడు కనీసం శుద్ధి చేసిన నీరు కూడా అందడం లేదు” అని మండిపడ్డారు. ప్రజలు అభివృద్ధి కోసం పనిచేసే నాయకత్వాన్ని గుర్తించి సరైన నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# మార్చి నాటికి 3,500 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం

### -కలెక్టర్ సిక్తాపట్నాయక్

**నారాయణపేట ఫిబ్రవరి 4:**

జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా చేపట్టి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు ఆదేశించారు. ఆయిల్‌పామ్ సాగు పురోగతిపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో మార్చి నెలాఖరు నాటికి మొత్తం 3,500 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి నెలలో కనీసం 500 ఎకరాల్లో సాగు చేపట్టడం తప్పనిసరి అని తెలిపారు.ఈ లక్ష్య సాధన కోసం జిల్లా ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ మరియు టీజీ ఆయిల్‌ఫెడ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఆయిల్‌పామ్ సాగు ప్రయోజనాలపై అవగాహన కల్పించి సాగుకు ప్రోత్సహించాలని ఆదేశించారు. జిల్లాలోని ఉద్యానవన అధికారులు, ఉద్యానవన విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రత్యేక ఎకరాల లక్ష్యాలను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి అధికారి తన పరిధిలో రోజువారీ ప్రగతిని పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, నాటే సామగ్రి మరియు సాంకేతిక సహాయం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో హార్టికల్చర్ అధికారి సాయిబాబా, వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతునివ్వండి

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్







**అలంపూర్ డివిజన్. (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 04:**
మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఐజ పట్టణ పరిధిలో వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి ఎస్ ఏ.సంపత్ కుమార్.అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో తిరుగుతూ ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ యిండ్లు,రేసన్ కార్డు,సనబియ్యం, మహిళలకు ప్రి బాసు ఇచ్చింది కనుక ఐజ పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇప్పటికే 600 ఇండ్లను ఐజ కి ఇచ్చాం అని ఇపుడు పోటీలో ఉన్న 20 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా 600 ఇండ్లు ఐజా పట్టణానికి మంజూరు చేస్తామని సంపత్ కుమార్ తెలిపారు.పేదోళ్ల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఐజ పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం కోసం కొద్ది రోజుల క్రితమే 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలవడం జరిగిందని సంపత్ కుమార్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో విద్యావంతులకు యువకులకు రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది కనుక వారిని గెలిపించి మీ మీ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా సంపత్ కుమార్ ఓటర్లను కోరడం జరిగింది.ఐజ పట్టణంలో హై మాస్టర్ లైట్లు ఏర్పాటు చేసి ఐజను కాంతుల మధ్య నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అయిజ నీ అభివృద్ధి చేయడం తప్ప మాకు ఇంకో పని లేదు అని ఐజ అభివృద్ధి లక్ష్యంగా ధ్యేయంగా ముందుకుసాగుతున్నామని సంపత్ కుమార్ అన్నారు.మీ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సంపత్ కుమార్ కోరడం జరిగింది.

మార్చి 30 తర్వాత అర్హులందరికీ పెన్షన్ ఇచ్చే బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీదే అని సంపత్ కుమార్ తెలిపారు.ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి విలువైన ఓట్లు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సంపత్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ పరిధిలో పోటీ చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకపురం రాముడు,రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, మేడికొండ లక్ష్మీ కాంతారావు,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీమా పరిశ్రమలను కాపాడుకోవాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 04:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణంలో మధ్యాహ్న భోజన విరమణ సమయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్నికి గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి. రంగారావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బీమా పరిశ్రమను కాపాడుకునేందుకు 4లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా12 ఫిబ్రవరి 2026 దేశవ్యాప్త సాధారణ సమ్మెలో భారీగా పాల్గొనాలని తెలిపారు.పది ప్రధాన కేంద్ర ట్రేడ్ యూనియన్లు అనేక స్వతంత్ర ఫెడరేషన్లు బీమా బ్యాంకింగ్ రంగాల సంఘాలతో కూడిన జాయింట్ ప్లాట్‌ఫామ్, కార్మికుల హక్కులపై ప్రభుత్వ దాడికి వ్యతిరేకంగా 12 ఫిబ్రవరి 2026న దేశవ్యాప్త సాధారణ సమ్మెకు పిలుపు ఇచ్చింది.లేబర్ కోడ్స్‌ను ప్రభుత్వం మరియు దాని మద్దతుదారులైన కార్పొరేట్ మీడియా ప్రగతిశీలం ఆధునికం చారిత్రాత్మకం అంటూ ప్రచారం చేస్తున్నా వాస్తవం పూర్తిగా భిన్నం. ఇవి కార్మికులపై బహిరంగ యుద్ధ ప్రకటనలుఇవి ఈజ్ ఆఫ్ లివింగ్' కాదు కార్పొరేట్ల కోసం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాత్రమే అనీ అన్నారు.ఈ కోడ్స్‌కార్మికుడి నిర్వచనాన్ని కుదించి, కోట్ల మందిని చట్ట పరిరక్షణ నుంచి వెలివేస్తాయిఫిక్స్‌డ్-టర్మ్ ఉద్యోగాలను చట్టబద్ధం చేసి శాశ్వత ఉద్యోగాలను నాశనం చేస్తాయి హైర్ అండ్ ఫైర్ విధానాన్ని సులభతరం చేసి ఉద్యోగ భద్రతను కూల్చేస్తాయిట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియను క్లిష్టతరం చేసి సంఘటిత శక్తిని అణచివేస్తాయిమహిళల రాత్రి షిఫ్ట్‌లను ముసుగుగా చూపిస్తూ అసలు భద్రతా సమస్యలను పక్కన పెడతాయిశతాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించిన 8 గంటల పనిదినాన్ని 12 గంటలకు నెట్టేస్తాయి.కాబట్టి కార్మిక చట్టాలు కార్మిక వర్గం రక్తం చెమట త్యాగాలతో సాధించుకున్నవి అవి లోపాలు ఉన్నప్పటికీ కనీస రక్షణను అందించాయి.ఇప్పుడు ప్రభుత్వం వాటిని పూర్తిగా తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తోంది అనీ రంగారావు తెలిపారు.ఈకార్యక్రమంలో కార్యక్రమంలో అధ్యక్షులు నర్సింగు,రాఘవేంద్ర , ఉదయ్,రంగయ్య, పద్మావతి,సూరాజ్,కృష్ణ, చైతన్య,శివ,శంకర్,మనీష లక్ష్మి కాంత,శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథానికి ప్రత్యేక పూజలు





**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 04:**
గద్వాల జిల్లా కేంద్రంలోని నది ఆగ్రహం నందు శ్రీ రామలింగేశ్వర ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథాన్నికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా.అంజనేయ గౌడ్,గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30వ డివిజన్‌లో బీఎస్పీ ప్రచార జోరు

**- ఇంటింటికి తిరిగి ఖాజా బీకి మద్దతు కోరిన జబ్బార్**
**- మౌలిక సదుపాయాలే ప్రధాన అజెండా**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్‌లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రచారం వేగం అందుకుంది. బీఎస్పీ అభ్యర్థి ఖాజా బీకి మద్దతుగా ఆమె కుమారుడు జబ్బార్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, వీధులు తిరుగుతూ ప్రజలను కలుసుకుని ఖాజా బీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ పేదలు, బలహీన వర్గాలు, మైనారిటీల హక్కుల కోసం నిరంతరం పోరాడే పార్టీ అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే నాయకత్వం ఖాజా బీదేనని తెలిపారు. తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పని చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో మమేకమై పనిచేసే అభ్యర్థిగా ఖాజా బీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ విధానాలు, ఆశయాలను ప్రజలకు వివరించారు. డివిజన్ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని బీఎస్పీ వర్గాలు వెల్లడించాయి.



# సింహం గుర్తుకి ఓటు వేసి గెలిపించండి

**-వడ్డేపల్లి మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే వడ్డేపల్లి శ్రీనివాసులు లక్ష్యం**



**అలంపూర్,వడ్డేపల్లి, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 04:**
తెలంగాణ రాష్ట్రమున్సిపల్ ఎన్నికల సందర్భంగా వడ్డేపల్లి మండలం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు వర్గానికి సంబంధించిన వ్యక్తి సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందాం. వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డులో మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు,లక్ష్మారెడ్డి తనయుడు 5వ వార్డు అభ్యర్థి యుగంధర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వడ్డేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ..మన ప్రాంత అభివృద్ధికి ఓటు వేయండి మార్పు తీసుకురావాలని తెలిపారు రోడ్లు,నీటి సరఫరా,ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలతో వడ్డేపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి ప్రదంగా మలుస్తాము అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనివాసులు అభిమానులు, యువకులు మరియు 5వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# నాపై ఆశలు పెట్టుకున్న అభ్యర్థులను గెలిపించుకుంటా

**- మాజీ జెడ్పి చైర్మన్ సరిత**
**-కాంగ్రెస్ పార్టీ లైన్ కు కట్టుబడి ఉండి పనిచేస్తా**
**-గద్వాల లో రాజకీయ వ్యభిచారం నడుస్తుందన్న సరిత**



**గద్వాల (ప్రజాజ్యోతి)ఫిబ్రవరి 04:**
తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికలవేళలోజోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య కామెంట్స్.గద్వాల మున్సిపల్ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నుండి సరితకు సరైనటువంటి బి ఫామ్ లు ఇవ్వకపోగా బీ పామ్ ల విషయమై బుధవారం రోజున సరిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నాకు బీఫామ్స్ ఇచ్చిన ఇవ్వకపోయినా కాంగ్రెస్ పార్టీ లైన్ కు కట్టుబడి నేను పనిచేస్తున్నాను.రాహుల్ గాంధీ,మీనాక్షి నటరాజన్,మహేష్ కుమార్ గౌడ్,దామోదర్ రాజ నర్సింహా,వాకిట శ్రీహరి,ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ లను సైతం వారి కొరకు పని చేస్తా.రాష్ట్ర మొత్తం ఒకేలా ఉంటే గద్వాలలో మాత్రం రాజకీయ వ్యభిచారంనడుస్తుందన్న సరితా.నాపై ఆశలు పెట్టుకొన్న అభ్యర్థులను నేను గెలిపించికొంటనాని హామీ ఇచ్చిన సరితా బహుజన బిడ్డను అనగదొక్కడానికి కుయుక్తులు పన్నిన శక్తులపై రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేయనున్న సరితా.ఒక్కొక్కసారి మాట మార్చే ఎమ్మెల్యే ఎ పార్టీ నేటికీ తెలియని పరిస్థితి త్వరలో తెలుస్తోంది ఎ పార్టీనీ కష్టకాలంలో ఎవరు కాపాడింద్రో రాష్ట్ర నాయకులకు తెలుసు.
నాకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని నేను కాంగ్రెస్ పార్టీ వీడే ప్రసక్తే లేదన్న సరితా.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్లి గల్లి కాదు ఇంటింటికి ప్రచారం చేస్తాం

**బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరిస్తాం**
**కొల్లాపూర్ మున్సిపాలిటీ లో గులాబీ జెండా ఎగరేస్తాం**
**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**



**కొల్లాపూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపాలిటీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి 10 వార్డు పుట్టపాగ రాముడు,11 వార్డు నస్రిన్ బేగం, 19 వార్డు మాండ్ల మౌనిక గార్లను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారితో కలిసి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న 19 వార్డులలో వార్డు వార్డు గల్లి గల్లి ఇంటింటికి డోర్ పోస్టర్లు అంటించుకుంటూ ప్రచారంలో కొనసాగించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లని కల్యాణలక్ష్మి' చెక్కులు అటు 'తులం బంగారం' అతీగతి లేదు...ఇటు ఇచ్చిన చెక్కులూ చెల్లడం లేదు
రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో యూరియా కోసం తెల్లవారుజాము నుంచే అన్నదాతలు రోడ్లపై పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం కళ్లు తెరవడం లేదు,కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లయినా అందని 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉద్యోగాల భర్తీపై సోయి లేదు.రెండేళ్లు కరోనాతో ఇబ్బందిపడిన కరోనా సమయంలో కూడా మీ ముందే ఉన్న.. మూడేళ్లలో కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో మేము చేసిన అభివృద్ధి మీ ముందే ఉందిసొంత ఖర్చులతో ఖాదర్ భాషా దర్గా దగ్గర షెడ్డు నిర్మాణం కొల్లాపూర్ నుంచి దర్గా వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేశాం మరియు ఈద్గా ఏర్పాటు చేశాం.ప్రతి వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాం అలాగే పట్టణ కేంద్రంలో డివైడర్ సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపట్టి పట్టణ రూపురేఖలు మార్చాంకార్యక్రమంలో వారితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## 13వ వార్డు కాంగ్రెస్ ప్రచారానికి అపూర్వ స్పందన

**- ప్రచారం ముందంజలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బొద్దుపల్లి పరుశురాం**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):**
మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మున్సిపాలిటీలోని 13 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బొద్దుపల్లి పరుశురాం ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలోని వార్డుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డిల సహకారంతో 13వ వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ నాయకులు అవుల శ్రీనివాసులు, కాగితాల శ్రీనివాసులు, సత్యనారాయణ, ఇంతియాజ్, మధు రెడ్డి, పుట్ట రవి, స్వామి, భరత్, ప్రవీణ్,వినోద, శివ, అనిల్, సమీర్, భాను, వెంకటన, ప్రశాంత్, సాయి, శిదర్ తదితరులువున్నారు.

## మిస్సింగ్ మొబైళ్లను గుర్తించి యజమానులకు అప్పగింత



మల్దకల్ ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి డివిజన్):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తుల మొబైల్ ఫోన్లు ఇటీవల మిస్సింగ్ కావడంతో,బాధితులు మల్దకల్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తులు సమర్పించారు. ఈ దరఖాస్తులను స్టేషన్ ఎస్ఐ కొండ శ్రీహరి వెంటనే స్వీకరించి స్పందించారు.ఎస్ఐ ఆదేశాల మేరకు పీసీ విజయరాజు మిస్సింగ్ అయిన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రేస్ చేసి,వాటిని అసలు యజమానులైన రవికుమార్,రాజు,పవన్, ఉదయ్ కుమార్లకు అందజేశారు.తమ మొబైళ్లు తిరిగి లభించడంతో బాధితులు మల్దకల్ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలపై వేగంగా స్పందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న పోలీస్ శాఖను స్థానికులు అభినందించారు.

## "లక్ష్మీ దేవి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**- యాదిగిరి గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ అంతటా ప్రచార జోరు**
**- మౌలిక సదుపాయాల పరిష్కారానికి హామీ**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీ దేవికి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె భర్త యాదిగిరి గౌడ్ బుధవారం డివిజన్ అంతటా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి, లక్ష్మీ దేవికి ఓటు వేయాలని ప్రజలను ఆత్మీయంగా కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానికుల సమస్యలు, అవసరాలు తెలుసుకుంటూ ప్రజలతో మమేకమవుతున్న ఆయనకు సానుకూల స్పందన లభిస్తోంది. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా యాదిగిరి గౌడ్ మాట్లాడుతూ, 30వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో లక్ష్మీ దేవి పోటీలో ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం ఆమెదని, మహిళా ప్రజాప్రతినిధిగా డివిజన్ సమస్యలపై నిరంతరం పోరాడతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువజన విభాగం, మహిళా కాంగ్రెస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ ప్రజల నుంచి వస్తున్న ఆదరణ పార్టీ విజయం దిశగా సంకేతమని శ్రేణులు పేర్కొన్నాయి. కార్యక్రమంలో చెన్నకేశవులు, శంషోద్దీన్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




## "వాక్ ఫర్ హోప్" మారథాన్‌తో క్యాన్సర్‌పై చైతన్యం




**-అవగాహన, ముందస్తు పరీక్షలే ప్రాణరక్షణ**
**- జిల్లా ఎస్పీ జానకి పిలుపు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం "వాక్ ఫర్ హోప్" పేరుతో అవగాహన మారథాన్ నిర్వహించారు. పిస్తా హౌస్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగిన ఈ మారథాన్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ సరైన అవగాహన, ఆరోగ్యకర జీవనశైలి, కాలానుగుణ వైద్య పరీక్షలతో తొలిదశలోనే గుర్తించి పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు.
పొగతాగడం, మద్యం సేవనం, అనారోగ్యకర ఆహార అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని, ముఖ్యంగా యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సంస్థల్లో అందుబాటులో ఉన్న క్యాన్సర్ చికిత్సా సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అధ్యాపకులు, వైద్యులు, మహబూబ్‌నగర్ క్యాన్సర్ ఆసుపత్రి సిబ్బంది, సుమారు 800 మంది వైద్య విద్యార్థులు పాల్గొని నగర ప్రజలకు క్యాన్సర్ నివారణ సందేశాన్ని చాటి చెప్పారు.

# 10వ వార్డు అభివృద్ధికి ఆశీర్వదించండి:కాంగ్రెస్ అభ్యర్థి జి.గోవిందు





## బిఆర్ఎస్ పార్టీ నుంచి 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి04**

:మద్దూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనను గెలిపించాలని,10వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోవిందు ప్రజలను కోరారు.గడప గడపలో తిరుగుతూ ప్రజల సమస్యలను దగ్గర నుంచి తెలుసుకున్నానని, మున్సిపల్ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే 10వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా మన కొడంగల్ బిడ్డ రేవంత్ రెడ్డి ఉన్నారని, అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతి రెడ్డి అండగా ఉన్నంత వరకు 10వ వార్డు అభివృద్ధికి కృతనిశ్చయంతో పనిచేస్తానని అన్నారు.వార్డులోని సమస్యలను తన ఇంటి సమస్యలుగా భావించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని గోవిందు హామీ ఇచ్చారు. ముఖ్యంగా 10వ వార్డులోరోడ్లు,తాగునీటి సరఫరా,పారిశుధ్యంవిద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు,మినీ పబ్లిక్ పార్క్‌వార్డు కమ్యూనిటీ హాలు యువత కోసం ఆట స్థలాలువంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.అలాగే విద్య,ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, స్థానిక వ్యాపారాలు మరియు వ్యవస్థాపకులకు మద్దతుగా నిలుస్తామని, పాలనలో పారదర్శకతతో అభివృద్ధి సాధిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీ నుంచి 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.పార్టీలో చేరిన వారిలో నర్సింలు,పకిరప్ప,రాజు,అంజి, మల్లేష్, గంగప్ప, చుక్కప్ప,లాలప్ప, చెన్నప్ప, పెద్ద రాజు, తిరుమలప్ప, గండెప్ప, కర్రెప్ప, మహిపాల్ తదితరులు ఉన్నారని తెలిపారు.చివరిగా,10వ వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి, తనకు ఆశీర్వాదం అందించాలని ప్రజలను గోవిందు విజ్ఞప్తి చేశారు.

# ఒక్క మారు కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వండి

**-కాలనీ అభివృద్ధికి దోహదపడతా**

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందే విధంగా చూస్తా**

**-ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్ అభ్యర్థిగా అనంత అలివేలమ్మ గోపాల్ రెడ్డి గెలిపించండి.**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఏడో వాడు (ఉయ్యాలవాడ) కౌన్సిలర్ అభ్యర్థిగా అనంత అలివేలమ్మ గోపాల్ రెడ్డిని వార్డు ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏడో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి అనంత అలివేలమ్మ గోపాల్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ అభ్యర్థి తో పాటు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున ఆమెకు మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే కాలనీ అభివృద్ధికి దోహదపడతానని ఈ సందర్భంగా తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా నా వంతు పాత్ర పోషిస్తానన్నారు. ఉయ్యాలవాడలో నటువంటి పాఠశాల డెవలప్మెంట్ తో పాటు పదవ తరగతి వరకు చదువుకునే విధంగా ఎమ్మెల్యే సహకారాలతో అభివృద్ధి చేయిస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ముందుంటానన్నారు. విద్య, వైద్యం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకెళ్తానన్నారు. వార్డు ప్రజలు ఒక్కసారి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కౌన్సిలర్ అభ్యర్థి కోరారు.

# ఎన్నికల విధులకు హాజరు కావడం తప్పనిసరి

**- 61 మంది పీఓ, ఓపీఓలకు తొలి దశ శిక్షణ**

**- నిర్లక్ష్యం చేస్తే చర్యలు: అధికారులు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా చేపట్టేందుకు అదనంగా అవసరమైన 61 మంది ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), ఇతర పోలింగ్ అధికారులు (ఓపీఓ)లకు బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో తొలి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు నియమితులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాలని, విధుల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో క్రమశిక్షణ, సమయపాలన ఎంతో కీలకమని పేర్కొన్నారు.పోలింగ్ నిర్వహణ, ఈవీఎంల వినియోగం, ఓటర్ల గుర్తింపు, నియమావళి అమలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎఏంఓ దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ రోగులు మానసికంగా దృఢంగా ఉండాలి

**-డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ సెక్రటరీ ఏ.శ్రీదేవి**





**నాగర్ కర్నూల్: ఫిబ్రవరి 04ప్రజా జ్యోతి**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనిజనరల్ ఆసుపత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంసందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఏ.శ్రీదేవి హాజరై మాట్లాడుతూ క్యాన్సర్ గురించిప్రజలలో అవగాహన పెంపొందించి నివారణ,చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న,ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్నిజరుపుకుంటున్నామని అన్నారు.అనంతరంస్వయంగా క్యాన్సర్ రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలు తెలుసున్నారు.క్యాన్సర్ తో బాధపడుతున్నవారికి మద్దతుగా ఉండి వారికి మానసిక ధైర్యం అందించాలన్నారు.క్యాన్సర్ను ప్రారంభదశలోనే గుర్తించేలా ప్రజలలందరికిఅవగాహన కల్పించాలని ప్రారంభ దశలోని గుర్తించడం ద్వారా సరైన వైద్యంద్వారా దానినినివారించవచ్చుని,క్యాన్సర్ రోగులు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు,క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ చేసి క్యాన్సర్ రోగులచే కేక్ కట్ చేయించి వారిలో ధైర్యం నింపారు.కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, శ్రీమతి భవాని భాయి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె. రవికుమార్,సి.ఎస్.ఆర్ ఎమ్.ఓ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ సుప్రియ,డాక్టర్ అతిథి,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి,పాలియేటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక,రాజగోపాల చారి,ఎన్ సి డి కోఆర్డినేటర్స్ విజయ్ కుమార్, మల్లేష్,హెల్త్ ఆఫీసర్ వై శ్రీనివాసులు,ఎడ్యుకేటర్ నరసింహ,డి.పి.ఎం.ఓ సుకుమార్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యం

**- సాయినగర్ కాలనీలో ఆవుల శ్రీలత రమేష్ ఎన్నికల ప్రచారం ప్రారంభం**

**రేవల్లి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):**

వనపర్తి పట్టణంలోని 27వ వార్డు సాయినగర్ కాలనీలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆవుల శ్రీలత రమేష్ ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు.ఎఈ సందర్భంగా ఆమె ఇంటింటా తిరుగుతూ కాలనీ ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని శ్రీలత రమేష్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణయ్య, రఘు, సురేష్, ఖలీల్, శివ, మణికంఠతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొని మద్దతు తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు.



# అభ్యర్థులకు ఎన్నికల వ్యయంపై అవగాహన సదస్సులు

- ఖర్చుల లెక్కలు కచ్చితంగా నమోదు చేయాలి
- నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు.

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
జిల్లాలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల వ్యయ నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థులకు అంబేద్కర్ కళాభవన్‌లో, భూత్పూర్ మున్సిపాలిటీ అభ్యర్థులకు భూత్పూర్ కార్యాలయంలో, దేవరకద్ర అభ్యర్థులకు ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శ్రీనివాస్ బాబు హాజరై అభ్యర్థులకు మార్గదర్శకాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చులను కచ్చితంగా నమోదు చేయాలని, ప్రచారానికి అయ్యే ప్రతి వ్యయానికి సంబంధించి వౌచర్లు, బిల్లులు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. ఈ నెల 5, 7, 9 తేదీలలో జరిగే తనిఖీల సమయంలో అభ్యర్థి లేదా వారి ఏజెంట్ హాజరై ఖర్చుల రిజిస్టర్లను అధికారుల చేత వెరిఫై చేయించుకోవాలని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారానే అన్ని లావాదేవీలు జరపాలని, అన్ని చెల్లింపులు ఆ ఖాతా నుంచే చేయాలని స్పష్టం చేశారు.
రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం



కట్టుబడి ఉందన్నారు. జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి కె. టైటస్ పాల్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం 45 రోజుల లోపు ప్రతి అభ్యర్థి తన ఖర్చుల పూర్తి వివరాలను సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించాలని, లేనిపక్షంలో మున్సిపల్ చట్టం, ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ టీం సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, మన్సూర్, నంద కిశోర్, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# 7వ డివిజన్‌లో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు భారీ స్పందన

- సత్యావతి గెలుపు కోసం మీ అమూల్యమైన ఓటు వేయాలి : ఏపి మిథున్ రెడ్డి పిలుపు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సంతోష్ నగర్ కాలనీ, శ్రీనివాస్ కాలనీ పరిధిలోని 7వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి సత్యావతి ప్రవీణ్ యాదవ్ తరపున టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి బుధవారం కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పట్టణాభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు.
ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభం



-బిజినేపల్లిలో క్యాన్సర్ వ్యాధి పై అవగాహన
-2024 బ్యాచ్ మెడికల్ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 04ప్రజా జ్యోతి**
బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల 2024 బ్యాచ్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి,కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఉమారాణి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆసుపత్రికి వచ్చిన రోగులకు బాలింతలకు క్యాన్సర్ వ్యాధిపై కళాశాల విద్యార్థులచే ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభమని



వ్యాధి లక్షణాలుశరీరంలో అకారణంగా బరువు తగ్గడం,స్వరంలో బొంగురు పోవడం,అకారణంగా మలమూత్రంలో రక్తం పడడం,శరీరంలో నొప్పిలేని గడ్డలు పుట్టుమచ్చలు పెరగడం,మహిళలకు స్తనంలో నొప్పిలేని గడ్డలు,కనతులు ఏర్పడడం,నోటిలో మానని పుండు,ప్రేగులో అల్సర్ వంటి ప్రాథమికలక్షణాలు ఉంటాయన్నారు.మెడికల్ కళాశాల విద్యార్థులు ఆస్పత్రిలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం సూచించిన విధంగా వ్యాధి నిరోధకటీకాలు నవజాతశిశువులకు చిన్నారులకుతప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత, డాక్టర్ రోహిత్, హెల్త్ సూపర్వైజర్ కే.గంగ,మెడికో సోషల్ వర్కర్ డి.బాలమ్మ మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల జడ్పీటీసీ బరిలో తగరం కురుమయ్య..?

-మండలంలో జడ్పీటీసీ బరిలో నిలుస్తారని ఊహాగానాలు



**చిన్నంబావి జనవరి 4 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండల జడ్పీటీసీ ఎన్నికల బరిలో మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామానికి చెందిన తగరం కురుమయ్య (కాన్షిరం) నిలుస్తారని ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆయనను గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే ఎంపీటీసీ--జడ్పీటీసీ ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానం జనరల్‌గా రావడంతో ఆయన పోటీకి సిద్ధమవుతున్నట్లు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారితో తగరం కురుమయ్యకు మంచి గుర్తింపు ఉందని, ఆయనకు రాజకీయంగా అనుకూల పరిస్థితులు ఉన్నాయని చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో తగరం కురుమయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో చిన్నంబావి మండలం నుంచి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు. అధిష్టానం ఆదేశిస్తే జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దిగుతూ, అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.చిన్నంబావి మండల పరిధిలో గత 25 సంవత్సరాలుగా వివిధ గ్రామాల ప్రజలకు సుపరిచితుడిగా, అందరితో స్నేహపూర్వక సంబంధాలు కలిగిన వ్యక్తిగా తనకు గుర్తింపు ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో ఉన్న స్నేహితులు, శ్రేయోభిలాషులతో చర్చించి, వారి నిర్ణయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.రాబోయే జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని, అన్ని గ్రామాల ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# 49వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రచారానికి ప్రజల ఆదరణ

- ప్రసన్న ఆనంద్ గౌడ్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తల విజ్ఞప్తి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ నగరంలోని 49వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి ప్రసన్న ఆనంద్ గౌడ్‌కు మద్దతుగా బుధవారం సాయంత్రం డివిజన్ పరిధిలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలను పలకరించి వారి ఆశీస్సులు తీసుకుంటూ ఓట్లను అభ్యర్థించారు. డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకత్వం అవసరమని, ప్రసన్న ఆనంద్ గౌడ్‌ను గెలిపిస్తే ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ప్రజలకు వివరించారు.
“అభివృద్ధికి ఓటు -- హస్తం గుర్తుకు ఓటు” అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని, రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి ప్రసన్న ఆనంద్ గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు.



## 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి శాంతి భూషణ్ గౌడ్ విస్తృత ప్రచారం





**- భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరిన అభ్యర్థి**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 2వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెరుకు శాంతి భూషణ్ గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.
ప్రచారంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతి భూషణ్ కు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, పర్వతాలు, చెన్నయ్య, శేఖర్ గౌడ్, చి.భారవి గౌడ్, బంగ్లా శేఖర్ గౌడ్, శివరాములు, శంకర్ నాయక్, నర్సింహులు, ఆంజనేయులు, నవీన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ప్రశాంత్, కిరణ్, శ్యామ్, మల్లేష్, సూరి, బుద్ధ రాములు, బుచ్చిబాబు, టి. హరి కృష్ణ, ప్రభాకర్, చి. రవి శంకర్, చి. సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే నిజమైన అభివృద్ధి





**- 11వ వార్డులో మారెపల్లి సురేందర్ రెడ్డి జోరుగా ప్రచారం**
**- ఇందిరమ్మ ఇళ్లు, మౌలిక సదుపాయాల హామీలు**
**- ప్రజల నుంచి విశేష స్పందన**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తేనే వార్డుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని 11వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మారెపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం 11వ వార్డు పరిధిలోని గిర్ని గడ్డ ప్రాంతంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిసి కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలని కోరారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ గల్లీ గల్లీ తిరిగిన సురేందర్ రెడ్డి, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి కొరత, వీధి దీపాల లోపం, రహదారుల దుస్థితి వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ సమస్యలకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం ఉపాధి పథకాలు, వృద్ధులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తాం" అని తెలిపారు. గత పదెండ్ల పాలనలో బీ అర్ ఎస్ పార్టీ ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెరుగుతోందని అన్నారు.సురేందర్ రెడ్డి ప్రచారానికి మహిళలు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై మద్దతు ప్రకటించారు. "కాంగ్రెస్ జెండా ఎగరాలి -- అభివృద్ధి పరుగులు తీయాలి" అంటూ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ
కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 6 నుండి జ్ఞానేశ్వర వాత్సల్య మందిరంలో శివ దీక్షా స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం ఆవరణలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీశైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు,మరియు కాలినడకన వెళ్తున్న భక్తులకు ఈ నెల 6 నుండి మహాశివరాత్రి వరకు ఆకారపు వంశీయుల ఆధ్వర్యంలో అన్నప్రసాదం
అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం అధ్యక్షుడు ఆకారపు విశ్వనాథం తెలిపారు.శివ దీక్ష స్వాములకు, వివిధ దూర ప్రాంతాల నుండి శ్రీశైలం వెళ్తున్న స్వాములకు,కాలినడకన వెళ్తున్న శివ భక్తులకు శు క్రవారం మధ్యాహ్నం నుండి మడితో కూడిన అన్న ప్రసాదం,రాత్రి అల్పాహారం,త్రాగునీటి నీటి వసతి,స్నానం సంధ్య వార్చుటకు నీటి వసతి,సెల్ ఫోన్ చార్జింగ్ వసతి,రాత్రి వేళలో విశ్రమించుటకు వసతి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ప్రాంత శివ స్వాములు శ్రీశైలం వెళ్తున్న భక్తులు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆకారపువంశీయులువిశ్వనాథం,శంకరయ్య,నరసింహస్వామి, రవికుమార్,బద్రీనాథ్ లు కోరారు.మరిన్ని వివరాలకు 9848320723, 9490236890 సెల్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :**
కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ : 10 లక్షల నిధులతో మంజూరైన నూతన మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి బుధవారం జిల్లా రాజ,నా అట్రాసిటీ ఓవిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా, మహిళా సంక్షేమం, పేదల గృహ అవసరాల పై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్ రాములు, -రాజు షబ్బీర్, ఉప సర్పంచ్ ఎముక రవి,వార్డు సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన 10 మంది గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల బృందం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :**
కల్వకుర్తి పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలను ఫిబ్రవరి 2 నుండి మూడు రోజుల పాటు గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్లు సందర్శించారు. మొదటి రోజు ఉదయం 7.00 లకు ప్రిన్సిపాల్ పి.స్వరూప వారికి స్వాగతం పలికారు.తదుపరి పాఠశాల ప్రాంగణంలో లోతుగా నిమగ్నమై, అన్ని తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంభాషించి, అంతర్దృష్టితో కూడిన సెషన్‌లను నిర్వహించారు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, ఉన్నత స్థాయి కెరీర్‌ల కోసం విద్యార్థులను ప్రేరేపించారు. సాయంత్రం ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో స్ఫూర్తి పెంపొందించడానికి అధికారులు అన్ని తరగతులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల 2 రాత్రులు ఇక్కడే బస చేసి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను, పాఠశాల, కళాశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.స్వరూప, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రీతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి.విజయ, పి.డి.నిర్మల,పిఈటీ పి.అనిత,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ నూతన అధ్యక్షుని కలిసిన రాఘవేందర్ గౌడ్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి ) :**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభ సందర్భంగా బుధవారం మహబుబ్ నగర్ జిల్లా ఎంబీసీ కళాశాలలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు యువ నాయకుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి 10 వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నీరుకంటి రాఘవేందర్ గౌడ్. అనంతరం ఆయన స్పందించి రాఘవేంద్రర్ గౌడ్ విజయం సాధించి రావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడు కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు.